**అయ్యే యెస్** క్కూడా ఉండవ్— అన్ని పెట్టింది మా ఆవిడ—తను ఎంపిక చేసుకో దల్చుకున్న పనిమనిషికి ఉండవలసిన అర్హతలు !

అభ్యర్థి...పాతిక ముప్పయ్యేళ్ళ మధ్య నుండాలి.

అవివాహిత అయ్యుండాలి.

అంగపుష్టి కడుపు నిండిపోయేదిగా...వివెన్నో న్నతాలు నేత్రపర్వంగా...చూట్టానికి మనిషి నిండుగా ఉండాలి.

రంగు బాధ లేదు. నల్లని నలుపైనా సరే. మొహం కళాకాంతు లీనుతూ ఉండాలి.

కళ్ళు చారె డేసి ఉండాలి. చక్రాల్లా తిప్పుతూ చూడగలగాలి. చూపుల్లోనే చిరునవ్వును చిందించ గలగాలి.

పళ్ళు, హారంలో ముత్యాల్లా పొందికగా ఉండాలి.

పై వాళ్ళ కంటికి పనిమనిషిలా కనిపించ కటడదు.

చదువక్కర్లేదు. చెప్పింది గ్రహించుకుని చెయ్యగలిగితే చాలు.

శుభ్రంగా ఉండాలి. బట్ట మాయకూడదు మాసిన బట్ట కట్టకూడదు.

దొంగతనం,వ్యభిచారం—ఈ రెండు లక్షణాలూ ఉండకూడదు.

కులం ఏదైనా ఫరవాలేదు కాని, శాఖాహారి మాత్రం అయ్యుండాలి.

ముందూ వెనకా నా అన్న వాళ్ళెవ్వరూ ఉండ కూడదు.

ఇవీ—మా ఆవిడ తనకు కాబోయే పనిమనిషి కోసం నిర్దేశించిన అర్హతలు !

''ఇవన్నీ ఉన్న నీ ఆదర్శ పనిమనిషి దొరికే సరికి నేను కూడా మంచాన పడతాను!'' మంచం మీద పడుకుని ఉన్న మా సుమతికి మాత్రం హార్లిక్సు చేతికందిస్తూ అన్నాను.

''చ !...అదేమిటండీ ! అలాంటి అశుభాలు పలుకుతారా?'' నొచ్చుకుంది.

''లేకపోతే ఏమిటే ఈ గొంతెమ్మ కోర్కెలు!? నీ క్కావలసిన పనిమనిషిలో ఒక గంధర్వ కన్య, ఒక నటశిరోమణి, ఒక ఆదర్శ గృహిణి, ఒక అనాథ—ఇలా ఎంతమంది కావాలి!?

ఆఫ్టరాల్ నీ క్కావలసిందల్లా ఇంట్లో పనికి ఒక ఆడమనిషి. అదెలా ఉంటే నీకేం? ఎలాంటి దైతే నీకేం? దొంగతనం, వ్యభిచారం చేస్తుందో లేదో చెబుతుందా? మొహంమీద వ్రాసి ఉంటుందా?


ప్రొద్దున్నే గుమ్మంముందు వూడ్చి, ఇన్ని నీళ్ళు జల్లి, ఇంత ముగ్గు పెట్టి, ఇల్లంతా తుడిచి, అంట్లు తోమి, గుడ్డలుతికి, మంచాన పడి ఉన్న నిన్ను నిత్యం ఇంట్లో కనిపెట్టుకుని ఉండటం నీక్కావలసింది. ఈ పనులన్నీ ఏ పనిమనిషి చెయ్య లేదు? ఇవి చెయ్యటానికి ఆ అర్హతలన్నీ ఎందుకూ? నువ్వేమన్నా జిల్లా కలెక్టరుద్యోగం ఇస్తున్నావా?'' కొంచెం కసిరికొట్టినట్లే అన్నాను.

''నేను మళ్ళీ ఇప్పట్లో మామూలు మనిషి నవుతా ననుకోను. ఈ రోగం నన్ను కడతేర్చ



# సు-మతి

**అవసరాల నారాయణరావు**




టానికే వచ్చింది. ఎన్నాళ్ళిలా మంచాన పడి ఉండాలో ఏమో...

ఒక్రపక్క ఇంటి పనులన్నీ చూసుకుంటూ, ఇంకో[్రపక్క నన్ను ఇరవై నాలుగ్గంటలూ కని పెట్టుకుని ఉంటూ, ఒళ్ళు దాచుకోకుండా నాకు చాకిరీ చేసి పెట్టే మనిషి కావాలి. ఈ ఇల్లు నాది, వీళ్ళంతా నావాళ్ళు అనే తలంపుతో ఇంటిని తీర్చి దిద్దుకునేది కావాలి. అది ఇంట్లో మసులుతూంటే నిండుగా ఉండాలి. ఇది పని మనిషి అనే భావన నాకు రాకూడదు. నా అనా రోగ్యంవల్ల కలిగిన వెర్రి నాకు మాటి మాటికీ జ్ఞాపకం రాకూడదు. అది నన్ను మానసికంగా మరింత దొర్చివేస్తుంది. నా మూలంగా మీ ఆరోగ్యం తెబ్బతినకూడదు.

ఇవన్నీ దృష్టిలో పెట్టుకునే, ఈ అన్వేషణ."

కడుపులో ఉన్న దిగులు, గుండెలో ఉన్న ఆవేదన గొంతులోకి పొడుచుకొచ్చి మా ఆవిడ స్వరం కొంచెం బొంగురుపోయింది.

• • • •

''అమ్మా !''

ఆవేళ...ఉదయం ఏడుగంటల వేళప్పుడు మా ఆవిడ మంచం దగ్గర కుర్చీ వేసుక్కూర్చుని గడ్డం గీసుకుందామని సోపు పట్టించు కుంటూంటే, తలుపవతలనుంచి ఒక ఆడగొంతు.

''నీ కాండితితో అయ్యుండాలి! ... పదోదా, పదకొండోదా?'' వెటకారంగా అన్నాను మాఆవిడతో.

''ఆ ... ఇప్పుడు వెటకారంగానే ఉంటుంది మీకు. ఏ లోటూ లేకుండా అన్నీ అమర్చి పెడు తూండటం మొదలు పెడితే, అప్పుడు తెలుస్తుంది!'' అదోలా నా వంక ఎత్తిపొడుపుగా చూసి, గుమ్మం వైపు తల తిప్పి, ''ఎవరో రండి లోపలికి'' అంది.

''పనిమనిషి కావాలన్నారంట కాదమ్మా?'' గడపదాటి లోపలి కొచ్చి నించుంది.

ఆ వచ్చిన మనిషిని చూస్తూనే, మా ఆవిడ మొహం చాటం తంంది.

అంఃదున్నర అడుగుల ఎత్తుంటుంది.

ముప్పయ్యేళ్ళుంటాయ్.

సమపాళ్ళు వేపొచ్చిన గోళాకారపు కాఫీ విత్తనంలా అదోరకం చమురు చిమురుస్తూ, నిగారింపు ఉన్న నల్లని మొహం.

చారెడేసి కళ్ళు.

చక్కని పలువరుస.

'మా ఆవిడగారు నీ కోసమే కాబోసు తపస్సు చేస్తోంది' స్వగతంగా అనుకున్నాను.

''రా! ...అదిగో ఆ స్టూలు ఇలా తెచ్చి కూర్చో.'' ఆదరంగా ఆహ్వానించింది మా ఆవిడ.

''ఎందుకులే, అమ్మా! ... ఇలా నించుంటా!'' కొంచెం ముందుకొచ్చి, అలాగే నిలబడింది.

''ఎంతసేపని నించుంటుంది పాపం? ... ఆ స్టూలు పట్టుకొచ్చి కొంచెం ఇలా వేద్దూరూ!'' నన్నాదేశించింది మా ఆవిడ.

''అయ్య కెందుకు సెబుతావ్ లే, అమ్మా, నేనే తెచ్చుకుంటా'' అంటూ తనే స్టూలు తెచ్చి వేసుకుని, ఆ స్టూలుమీద సగంలో ఇబ్బందిగా కూర్చుంది.

''ఏం పేరు నీ పేరు?''

మా ఆవిడ ఇంటర్వ్యూ మొదలు పెట్టింది.

''ముత్తెం అంటారమ్మా!''

''ఊహూ... పెళ్ళయ్యిందా? ...పిల్లలేమన్నానా?''

సిగ్గుపడుతూ చిన్నగా నవ్వుకుంటూ, తలను అడ్డంగా రెండుసార్లు ఆడించింది.

''నీ తల్లీ తండ్రీ ఎక్కడున్నారు? ... అన్న దమ్ములూ, అక్క చెల్లెళ్ళూ ఎంత మంది?''

నువ్వు దిక్కులేని దాన వవునా, కాదా అని మా ఆవిడ అడగ దల్చుకున్న ప్రశ్నకు అది దొడ్డిదారి!

''అలాంటోళ్ళు నా కెవ్వరూ లేరు. నన్ను సిన్న ప్పుడే ఓ దిక్కులేనిదానిని చేసిపారేశాడు ఆ బగ మంతుడు. అప్పట్నుంచీ ఆ పంచనా, ఈ పంచనా తలదాచుకుంటూ, రోజు వెళ్ళబుచ్చుకుంటున్నా.''

''అయ్యో పాపం!'' జాలి ఒలకపోసి, క్షణం ఆగి అంది మా సుమతి. ''అయితే, చూడు, ముత్యం!... తిండీ, బట్టా పెట్టి నెలకు యాభై రూపాయ లిస్తాను. పగలూ, రాత్రి మా ఇంట్లోనే ఉండి పోవాలి. నేను రోగిష్టిదాన్ని. నా మంచి చెడ్డలు చూసుకుంటూ, ఇంట్లో పనంతా చేసుకుంటూ, మమ్మల్ని ఎప్పుడూ కనిపెట్టుకు ఉండాలి. నీ కిష్ట మేనా?''

జవాబుకోసం ఆదుర్దాగా ఎదురుచూసింది మా సుమతి.

''నాలాంటి దిక్కులేని దానికి అంతకంటే ఏం కావాలమ్మా!?''

మా ఆవిడ మొహం విప్పారింది.

''అయితే పనిలో ఇప్పుడే చేరిపోతావా?''

''ఆడ రెండు సీర ముక్కలూ, దో గిన్నె ముంతా వుండయ్. తెచ్చుకొత్తా నమ్మగోరూ!''

''వాటి అవసరం ఇప్పుడు నీకు లేదు ... అయ్య తువ్వాలూ, చీర ఇస్తారు. బాత్‌రూం చూపిస్తారు. సబ్బు అక్కతి ఉంది. ఒళ్ళంతా శుభ్రంగా నాలుగు సార్లు సబ్బు పెట్టి రుద్దుకుని స్నానం చేసిరా.''

కొత్తతనం కొర్దీ, కొంచెం ఇబ్బంది పడుతూనే తల వూపింది ముత్యం.

స్టీలు కబ్బోర్డ్ తెరచి, ఆర్గండీ చీర, టర్కీ టవెలూ తీసి పట్టుకు వచ్చి ముత్యం చేతిలో పెట్టి, నా వెంట రమ్మని సంజ్ఞ చేశాను.

చీర, తువ్వాలు ఎక్కడ నలిగిపోతాయో అన్నట్లు పట్టుకుని, నా వెంట మెల్లిగా అడుగులు వేసు కుంటూ వచ్చింది.

బాత్‌రూం చూపించి, ''అదిగో సబ్బు ... చీర, తువ్వాలూ ఇక్కడ ఈ కొయ్యకు తగిలించుకో. ఆ బోయిలర్‌లో వేన్నీళ్ళున్నాయ్. ఈ బకెట్లోవి చన్నీళ్ళు. నీకు ఎంత వేడి కావాలో చూసుకుని తోడుపుకో'' అన్నాను.

లోపలికి వెళ్ళి తలుపేసుకుంది ముత్యాలు.

''నాన్‌సెన్స్! ... ఏవి టిదంతా? ... నీకేమన్నా మతిపోయిందా? ... ఎవరి హద్దుల్లో వాళ్ళ మంచాలి. ఇలా మప్పితే, రేపు మన నెత్తి మీద కెక్కి కూర్చుం టుంది.'' దూకుడుగా వచ్చి, కోపంగా ఉరిమాను మా ఆవిడ మీద.

''కేవలం పనిమనిషిని ఒక సాటి మనిషితో సమానంగాఆదరిస్తున్నాను. అదేగా మీ ఆగ్రహం?'' శాంతంగా అంది మా సుమతి.

''ఆదర్శానికీ, ఆచరణకీ చాలా దూరం ఉంది ... ఇంట్లో పని మనిషికి ఇలా అలవాట్లు చేస్తే, ముస్ముందు చాలా ఇబ్బందు లెదురవుతాయ్.''

''మనం అవగాహన చేసుకుంటూ, అనుకూలంగా మలుచుకుంటూంటే ఏ ఇబ్బందులూ ఎదురవ్వవ్ సరిగదా, మనసులో దీవనగా రాణిస్తుంది.''

ఇహ చెప్పి లాభం లేదనుకున్నాను.

స్నానంచేసి, చీర మట్టబెట్టుకుని, తలకు తువ్వాలు పిడ పట్టుకుని వచ్చి మా సుమతి ప్రక్కన నించుంది ముత్యం.

ఒంటిని రుద్దుకున్న మైసూర్ శాండల్‌వుడ్ సోప్ వాసన ఇంకా మాదాకా వస్తోంది!

ముత్యం వైపు ఓ సారి నఖశిఖ పర్యంత చూసింది మా ఆవిడ.

చూసి, సంభ్రమాశ్చర్యాలతో నా వంక తిరిగి అంది: ''కొంచెం కుంకుమ భరిణి పట్టుకొచ్చి ఇవ్వండి బొట్టు పెట్టుకుంటుంది.''

వంటింట్లోకి వెళ్ళి, దేవుడి మందిరంలో ఉన్న కుంకుమ భరిణి పట్టుకొచ్చి, ముత్యం ముందు చేత్తో పట్టుకు నించున్నాను.

ఇలాంటి పనులన్నీ నా చేత చేయించుకుంటూ న్నందుక్కాబోలు, కొంచెం ఇబ్బంది పడుతూనే భరిణి లోంచి ఇంత కుంకుమ తీసి, బొట్టుపెట్టు కుంది ముత్యం.

''ఎంత కళకళ్ళాడుతోందో మొహం! లక్ష్మీ దేవిలా ఉన్నావ్!''

''అయితే మన మందిరంలో ఉన్న శిలాప్రతిమను తీసేసి, ఆ స్థానంలో ఈ ముత్యాన్ని నించోబెట్టి పూజ చేసుకోవచ్చు.'' మా ఆవిడకి వినీ వినిపించ కుండగా గొణిగాను.

''గాస్ స్టౌవ్ మీద కాఫీ కాచటం, వంట చెయ్యటం వచ్చా?''

ముత్యం మొహంలోకి ప్రశ్నార్థకంగా చూసింది మా సుమతి.

''ఆఁ ... స్టీరింగు ముందు కూర్చుని కారు నడపటం, కుంచె పుచ్చుకుని బొమ్మలు గీయటం వచ్చా నీకూ?''

ఎత్తి పొడుపుగా అన్న నా మాటలకు మా ఆవిడ కొరకొరా చూసింది.

''అదేటో నాకు తెల్దమ్మగోరు!'


గుడిసె పంచన మూడు ఇటుక బెడ్డలు పేర్చి, ఇక్కడా అక్కడా ఏరుకొచ్చిన నాలుగు కట్టెపుల్లలు పడేసి, అంటించి, ఇన్ని మెతుకులు ఉడకేసుకోవటం ఒక్కటే ఒచ్చమ్మగోరూ!''

''పోనీలే. అయ్యగారు నేర్పుతారు. ఆయన్ని ప్రక్కన నించుని నాలుగ్గు రోజులు చూస్తే అదే వస్తుంది.''

ముత్యానికి ధైర్యం చెప్పింది.

''వంటింట్లోకి తీసుకు వెళ్ళి అవన్నీ చూపిం చండి! ...

ముందు, మన ముగ్గురికీ ఫిల్టర్ వేసి కాస్త కాఫీ కలపండి ... తరవాత వంటపని చూసుకో వచ్చు.'' నాకు పురమాయించింది.




''అయ్యగారితో వెళ్ళు. కాఫీ అదీ ఎలా కలుపు తారో చూడు.''ఈ మాటు ముత్యాన్ని ఆదేశించింది.

తల పంకించింది ముత్యం.

నేను వంటింటి వైపు దారి తీశాను.

నా వెనకాలే ముత్యం.

వంటింటి గుమ్మంలో క్షణం ఆగి, ''ఇక్కడ ఉండు. ఇప్పుడే వస్తాను'' అన్నాను.

పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ మా ఆవి డున్న గదిలోకి వెళ్ళాను: ''హో మడీ తడీ లేకుండగా ఈ ఆణిముత్యాన్ని చేరదీసి, ఇల్లంతా మైలపరచి పారేస్తున్నావ్. బ్రాహ్మణ్యాన్ని మంటగలిపి పారే స్తున్నావ్.

నీ ఆరోగ్యం బాగుపడేదాకా, ఎలాగో అలా ఇన్ని మెతుకులు నేనే వండి వడ్డిస్తా నన్నానుగా?''

కారాలూ, మిరియాలూ నూరాను.

వెటకార ధోరణిలో కొంచెం నవ్వుకుంది మా సుమతి.

''ఏమైందిప్పుడు? శుభ్రంగా స్నానం చేసింది. మడత చీర కట్టుకుంది. మడీ, తడీ ఆచారం అంతా శుభ్రంకోసమే కదా!

మగాళ్ళు ఎన్నాళ్ళని మీరు చేతులు కాల్చు కుంటారు? సాగనప్పుడు ఏం చేస్తాం? అందు బాటులో ఉన్న అవకాశాలను అనుకూలంగా మలుచుకుని మన అవసరాలను తీర్చుకోవాలి...

వెళ్ళి, దానికి తర్ఫీదు ఇచ్చే యత్నం చెయ్యండి. భగవంతుని దయవల్ల నేను మళ్ళీ మామూలు మనిషినైతే, ఇల్లంతా పసుపు నీళ్ళతో, గంగా జలంతో పునీతం చేసుకుందాం. మీరూ నేనూ శంఖు చక్రం వేయించుకుందాం. పుణ్యక్షేత్రాలు దర్శించి వద్దాం. తీర్థయాత్రలు సేవించివద్దాం. సరేనా?'' ఆర్ద్ర నయనాలతో నా వంక ప్రాధేయ పూర్వకంగా చూసింది మా సుమతి.

నేను మారు మాట్లాడలేక పోయాను.

● ● ● ●

ఆ వేళ శనివారం.

ఉదయం ఎనిమిది గంట లవుతుంది.

మా సుమతి మంచం మీద పడుకుని ఉంది. ప్రక్కనే ఈజీచెయిర్ వేసుక్కూర్చుని నేను న్యూస్ పేపర్ చదువుకుంటున్నాను.

అంతలో వంటింట్లోంచి ఏదో టప్పని పెద్ద శబ్దం వినిపించింది.

గాభరాగా మా ఆవిడ వంక చూశాను.

''ఏమీ లేదు. ఇవేళ శనివారం కదా. వెంకటేశ్వర స్వామి విగ్రహానికి పూజచేసి, దీపం పెట్టి, టెంకాయ కొట్టింది మన ముత్యం. అంతకంటే ఏం లేదు.''

నా కాశ్చర్యం వేసింది.

''అయితే, నీ భక్తి యోగం కూడా బోధించేశా వన్న మాట. ఇంకేం?''

వెలుగుతూన్న కర్పూరం ఉన్న పళ్ళాన్ని రెండు చేతుల్తో పట్టుకుని, మా ఇద్దరి ముందూ వచ్చి నించుంది ముత్యం.

ఇద్దరం హారతిని కరద్వయంతో తాకి కళ్ళకు హత్తుకున్నాం.

నైవేద్యం పెట్టిన కొబ్బరి ముక్క ఇద్దరికీ చెరోటి చేతిలో పెట్టింది.

ఆ ప్రసాదాన్ని కళ్ళచుట్టూ ఓ సారి తిప్పుకుని నోట్లో వేసుకున్నాం.

పళ్ళెం లోపల పెట్టేసొచ్చి, సీసాలోంచి ఓ మాత్ర తీసి మా సుమతి చేతిలో పెట్టింది ముత్యం.

దానిని కాస్తా ఆవిడగారు నోట్లో వేసుకోగానే హార్లిక్సు అందించింది.

మా సుమతి హార్లిక్సు తాగుతూండగా, నాకు కాఫీ గ్లాసు పట్టుకొచ్చి అందించింది.

●　●　●　●


ఆ రోజు ...

సాయంత్రం ముందు గదిలో కూర్చుని నేనూ, మా ఆవిడా పిచ్చాపాటీ చెప్పుకుంటున్నాం.

ఫ్రిజ్‌లో పెట్టిన ఆంగూర్ గుత్తుల్ని రెండు పోర్సిలిన్ ప్లేట్లలో పెట్టి పట్టుకొచ్చి మా ముందు టీపాయ్ మీద పెట్టింది ముత్యం.

"ఈ పూట ఏం వండుతున్నావ్, ముత్యం?" గుత్తిలోంచి ఓ ద్రాక్ష పండును త్రుంచి నోట్లో వేసుకుంటూ అడిగింది మా ఆవిడ.

"ఇప్పుడే పడేశానమ్మా కుక్కర్. బీట్‌రూటూ, బంగాళా దుంపలూ, పచ్చి బటాణీలూ కలిపి ఓ గిన్నెలో పడేసి కుక్కర్లో పెట్టాను. దించగానే, మసాలా పెట్టి కూరొండుతాను. ఓ గిన్నెలో బెండకాయముక్కలూ, ములంకాడలూ వేసి పులుసు పెట్టాను. ఏం ... ఆకలవుతోందా, అమ్మా?"




"అబ్బే లేదు. పూరికే అడిగాను."

తన పనిమీద వెళ్ళిపోయింది ముత్యం.

"ఆర్నెల్నుంచి చూస్తున్నారు. మన ముత్యం గురించి మీ అభిప్రాయం ఏమిటి?" మెల్లగా అడిగింది మా సుమతి.

"మొదట్లో ఆమె పట్ల నేను వ్యక్తపరచిన అభిప్రాయాలకు ఇప్పుడు సిగ్గుపడుతున్నాను ... ముత్యం పనిమనిషి కాదు. అక్షరాలా ఆణిముత్యం."

"మన ఇరుగు పొరుగు వాళ్ళు కూడా సరిగ్గా ఇదేమా టన్నారు."

●　●　●

"ఏమండీ! ... ఓ సారి ఇటు వస్తారా? మీతో కొంచెం మాట్లాడే పని ఉంది."

డ్రాయింగ్ రూంలో కూర్చుని నేనేదో రాసుకుంటూంటే పిల్చింది మా సుమతి.

వెళ్ళి, కూర్చీ లాక్కుని మంచానికి దగ్గరగా కూర్చున్నాను.

"ఏమిటి?"

"అబ్బే, ఏమీ లేదు.... ముత్యం మీ మీద కంప్లెయింట్ చేసింది."

అదిరి పడ్డాను.

"నా మీదా? ... కంప్లెయింటా?"

"అవును. మీ మీదే."

నాకు ముచ్చెమటలు పోసేశాయ్.

"ఏమని చేసింది?" రెట్టింపు వేగంతో కొట్టుకుంటూన్న గుండెతో అడిగాను.

"మొన్న నేను ముత్యాన్ని కూర్చోబెట్టి కొన్ని విషయాలడిగాను."

"ఏమి టడిగావ్? ... ఏమని చెప్పింది?" ఆదుర్దాగా అడిగాను.

"మా ఇంట్లో నీకు ఏమైనా లోటు జరుగుతోందా, ముత్యం, దాపరికం లేకుండగా చెప్పు అన్నాను.

'ఎంతమా టమ్మా?' అని ముక్కు మీద వేలేసుకుంది.

'మీ ధర్మమా అని కడుపునిండా తిండి తింటున్నాను. ఒంటినిండా బట్ట కడుతున్నాను. అన్నింటికీ మించి, మీరు చూపించే ఆదరం ఒక్కటే చాలు. నిజానికి నేను రాజభోగం అనుభవిస్తున్నాను. ఎన్ని జన్మల పుణ్యమో ఉంటేనే గాని, ఇలాంటి అదృష్టం అబ్బదు అంది.

అయ్యగారి వల్ల నీ కేమైనా ఇబ్బంది కలుగుతోందా? అన్నాను.

'అయ్యో! ... అయ్యో! ... ఆ మారాజు నను కుంటే మహా పాపం. నా రెండు కళ్ళూ పోతాయ్. నువ్వు కాఫీ తాగావా? ... భోజనం చేశావా? అని పూట పూటా తప్పని సరిగా అడుగుతారు అయ్యగారు ... మొన్న మామిడి పళ్ళు కోసి, ముందు నాకు ఇన్ని ముక్కలు ఇచ్చి మరీ ఆయన తిన్నారు.

అయ్యగారు ఎంతో సరదాపడి, వంద రూపాయలు పెట్టి కొని తెచ్చుకున్న టీ సెట్ నిన్న నా చేతిలో ఉన్న ట్రేలోంచి జారి కింద పడిపోయి ఎందుకూ పనికిరాకుండా ముక్కముక్కలై పోతే, నేను భయంతో ఒణికిపోయాను. అప్పు డాయన ఏమన్నారో తెలుసా, అమ్మా! పోనీలే ముత్యం. ఎందుకంత బాధపడిపోతావ్? మా చేతుల్లోంచే జారిపడి పోతే ఏం చేసేవాళ్ళం? అన్నారు. ఆ మారాజు మనసు, మనసు కాదమ్మా మీగడ కడవ!' అంది.

మా సుమతి చెబుతూంటే, నాకు తెలీకుండానే కళ్ళెందుకో చెమ్మగిల్లాయ్.

●　●　●　●

ఆ వేళ రాత్రి నేను ఓ మిత్రుడి ఇంట్లో పెళ్ళి విందు చేసి పదింటికల్లా ఇంటి కొచ్చేసరికి, ఇల్లంతా పూల వాసనలతో గుబాళించిపోతోంది.

"ఏమిటీ కథ? ఈ వేళ ఇంట్లో వాతావరణం అంతా ఏదో మత్తెక్కించేదిగా ఉందీ!?" అని అడిగాను మా సుమతిని.

"ఏవుందీ? ... ఆడవాళ్ళం కదా? ... కొత్త చీరలన్నా ... మల్లె పూవులన్నా ..." అర్ధోక్తిలోనే ఆపేసి, "ఇదిగో చూడు ముత్యం! అయ్యగారొచ్చారు, ఇందాకా తీసిన పళ్ళ రసం పట్టుకురా" అంటూ వంటింటి వైపు అరిచింది మా సుమతి.

"వస్తున్నా నమ్మా!"

చేత్తో గ్లాసు పట్టుకుని, తల వంచుకుని, అడుగులో అడుగు వేసుకుంటూ వస్తోంది.

ఒంటిమీద ఇబ్బందిగా వుంటూన్న తెల్ల జార్జెట్ చీర!

పై నించి కింది దాకా పూలు పెట్టి కుట్టిన వాల్జడ !

ఆ ముస్తాబులో నా ముందు తలెత్తటానికి సిగ్గుపడి, నేల చూపులు చూస్తూనే నా చేతికి గ్లాసు అందించింది.

"అమ్మగారికి ఇవేళ నిన్ను ఇలా ముస్తాబు చెయ్యాలని మనసైన ట్లుంది కాబోలు!"

అందుకున్న గ్లాసును అలాగే పట్టుకుని అన్నాను.

ఇహ అక్కడ ఇంకో క్షణం ఉండలేదు ముత్యం.

రసం తాగి, స్నానం చేసొచ్చి, లుంగీ పంచి చుట్టబెట్టుకుని, నా బెడ్ రూంలో మంచం మీద పడుకున్నాను.

తల దగ్గర ఉన్న టేబిల్ లైటు వేసుకుని, ఇంగ్లీషు మాగజైన్ తిరగేస్తున్నాను.

"అయ్యగారు! ... ఇదుగో అమృతాంజనం, రాయమన్నారా?"

ఉలిక్కిపడి లేచి కూర్చున్నాను.

"అమృతాంజనమా! ఎవరికీ? ఎందుకూ?" అయోమయంగా అడిగాను.

"అమ్మగారు చెప్పారు, మీకు తల నొప్పిగా ఉందట కదా. రాయమన్నారు."

"ఏమిటే? ... నాకు తల నొప్పిగా ఉందని అమ్మగారు చెప్పారా?!"

చేతిలో ఉన్న పుస్తకాన్ని అక్కడ పారేసి దూకుడుగా మా సుమతి మంచం దగ్గర కొచ్చాను.

"అవును—నేనే చెప్పాను. దానికి అభ్యంతరం లేనట్లు నాకు అవగాహన అయింది. వెళ్ళి రాయించుకోండి!"

నేను నమ్మలేకపోయాను.

"నా శ్రీమతిగా ఇది నువ్వే అంటున్నావా?" ఉరిమాను.

"శ్రీమతిగా కాదు. మంచాన పడిన ఒక రోగిష్టిగా. రభస చెయ్యక, వెళ్ళి రాయించుకోండి...ప్లీజ్!"

అలా ఆరంభమైన నా తల నొప్పికి ఆ అమృతాంజనం ప్రతి రాత్రీ అలవా టయిపోయింది!

*